క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం

మోటకొండూర్ : మండలంలోని చామాపూర్ గ్రామంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యూష, వెంకటేశ్వర్లు, గంగపురం గీత, శ్రీశైలం, అంజయ్య, నరేందర్ రెడ్డి, జాష్వా తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఎదుర్కోలు ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కల్యాణోత్సవం, 25న రథోత్సవం, 26న చక్రతీర్థ కార్యక్రమం, 27న స్వామివారి శతఘటాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తెలిపారు.

ఆలయం వద్ద సామగ్రి విక్రయానికి వేలం

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 2024 – 2025 సంవత్సరానికి గాను పులిహోర కవర్లు, విద్యుత్ సామగ్రి, బ్లీచింగ్, ఫినాయిల్, సున్నం, యాసిడ్, చీపుర్లు, పూలు, పండ్లు విక్రయానికి మార్చి 1న సీల్డ్ టెండర్ నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు పాల్గొనాలని ఆయన కోరారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళితోపాటు డైరెక్టర్లు శుక్రవారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డైరెక్టర్లు గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, కాంశెట్టి చంద్రశేఖర్, తూర్పాటి నర్సింహ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన నాయకులు

మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిశారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తంగడపల్లికి చెందిన యువ నాయకుడు ఇప్ప వెంకటేష్‌కు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి అచ్చయ్య, రాజేష్, రావుల స్వామి, యాదయ్య, బత్తుల లింగస్వామి, మహేష్, ఇప్ప విష్ణు, రావుల శివ ఉన్నారు.

చర్య తీసుకోవాలి

భువనగిరి రూరల్ : మండలంలోని చీమల కొండూర్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో తనను అవమానించిన వారిపై చర్య తీసుకోవాలని ఎంపీటీసీ కంచి లలిత డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించారని తాను రాకముందే తాజా మాజీ సర్పంచ్ జిలుగు కవితతో పనులు ప్రారంభించి తనను అవమానించారని ఆరోపించారు. తనను అవమానపర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌ల నియామకం

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గ్రామ ఇన్‌చార్జ్‌లను శుక్రవారం నియమించారు. మున్సిపాలిటీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా పోలోజు శేఖరాచారి, పనకబండ ఇన్‌చార్జ్‌గా శ్రీశైలం, పాటిమట్ల ఇన్‌చార్జ్‌గా రాంరెడ్డి, దాచారం ఇన్‌చార్జ్‌గా సూరారం నవీన్, అనాజిపురం ఇన్‌చార్జ్‌గా పరశురాములు, సదర్శాపురం పల్రెపాటి పరమేష్, దత్తప్పగూడెం రాంబాబు, ముశిపట్ల ఎ.సందీప్, పాలడుగు పబ్బు శ్రీకాంత్, పొడిచేడు కంభంపాటి భాస్కర్‌లను నియామకయ్యారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి

భువనగిరిటౌన్ : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేకల ఆనందం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం భువనగిరిలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు కిష్టయ్య, మల్లయ్య, యాదిరెడ్డి, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, సత్తయ్య, చెన్న కృష్ణారెడ్డి, ఆగయ్య, గోపాల్, మల్లయ్య, నర్సింహారెడ్డి, అలిమొద్దీన్ పాల్గొన్నారు.

బయోమైనింగ్ ఏర్పాటు ఎప్పుడో..!

- డంపింగ్‌యార్డులో పేరుకుపోతున్న చెత్త
- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న సమీప కాలనీవాసులు



డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త

మోత్కూరు : మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ఏర్పాటు ఆలోచన ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. బయోమైనింగ్ ఏర్పాటు ఆలస్యం అవుతుండటంతో డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోతోంది. దీంతో ఆ ప్రాంతం అధ్వానంగా మారుతోంది. మున్సిపల్ కేంద్రంలోని లూర్దునగర్ కాలనీ వెనుక భాగంలో గల 947 సర్వే నెంబర్‌లో 4ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. మున్సిపల్ పరిధిలోని నివాస గృహాలు, వ్యాపార వాణిజ్య సముదాయాల నుంచి నిత్యం 5 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. డంపింగ్ యార్డుకు తరలించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుద్ధి చేసి సేంద్రీయ ఎరువుగా మార్చేందుకు 2022లో మున్సిపల్ అధికారులు కేరళకు చెందిన సాగర్ మోటార్ ఏజెన్సీ కాంట్రాక్ట్ సంస్థతో బయోమైనింగ్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అదే ఏడాది డిసెంబర్‌లో బయోమైనింగ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ సదరు కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టకపోవడంతో ఆ కాంట్రాక్ట్‌ను ఉన్నతాధికారులు రద్దు చేశారు. దీంతో డంపింగ్ యార్డుల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుండడంతో సమీపంలోని కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్ట్ రద్దయిన తిరిగి టెండర్లు పిలిచి డంపింగ్ యార్డుల్లో బయో మైనింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సిన ఉన్నా ఆ దిశగా అధికారులు అడుగులు వేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

కాంట్రాక్టు రద్దయింది

సాగర్ మోటార్ ఏజెన్సీ కాంట్రాక్ట్ సంస్థ సకాలంలో బయో మైనింగ్ ప్రక్రియ పనులు చేపట్టలేకపోయింది. దీంతో ఆ కాంట్రాక్ట్‌ను అధికారులు రద్దు చేశారు. బయోమైనింగ్ ఏర్పాటుకు త్వరలో బయోమైనింగ్ ఏర్పాటుకు టెండర్లను పిలిచే అవకాశం ఉంది.

– సి. శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు

కనులపండువగా కల్యాణ మహోత్సవం



స్వామివార్ల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని శ్రీ భూనీలాదేవి, శ్రీరంగనాయక స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు జడల అంజయ్య, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, మాజీ సర్పంచ్ మట్ట బాలమణిసుదర్శన్, దర్శన్ రెడ్డి, ధకొండల్‌రెడ్డి, ప్రభాకర్, యాదయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి రామకృష్ణ, గుర్రాల శంకరయ్య, నాగభూషన్, గణేశ్, బాలచందర్, బాలకృష్ణ, భానుప్రకాశ్‌చారి, అర్చకులు రామాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజారోహణం

పట్టణ కేంద్రంలోని శ్రీ మహామ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చేపూరి రామ్మోహనచారి, రాందాస్, యాదగిరి, ఆలయ అర్చకులు మహంకాళి శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై శిక్షణ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కడిల బాయితండా గ్రామంలోని మహిళలకు విశ్వ ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఫినాయిల్, జండుబాం, సర్ఫ్, వాసిలిన్ ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సంస్థ కో ఆర్డినేటర్ డేవిడ్ చంద్రయ్య, కిషన్, రాములు, అనిత, గన్న, సువర్ణ, శోభచ సబిత, యాదయ్య తదితరలున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



ధర్మారం చెక్‌డ్యామ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ధర్మారం గ్రామంలోని బిక్కేరు వాగుపై నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులను ఆయన పరిశీలించారు. నియోజకవర్గంలోని బిక్కేరువాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్‌ను నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో చేపటాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధర్మారం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, పాఠశాలల్లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఐకేపీ నిర్వహణ కోసం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లంభట్ల రవీందర్ రావు, లాదినేని నాగయ్య, గంగరాజు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

మోత్కూరు : మండలంలోని 24మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం తిరుమలగిరిలోని తన నివాసంలో ఎమ్మెల్యే మందుల సామేల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఆర్‌ఐ దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశాలు



భువనగిరి : నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



భువనగిరి రూరల్ : వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

భువనగిరి : పట్టణంలోని శ్రీసాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతాంజలి విద్యాసంస్థల అధినేత సింగనబోయిన మల్లేశం హాజరై మాట్లాడారు. ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, పాడిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిలుగొండ వెంకటరాజు, వైస్ ప్రిన్సిపల్ గోద సంపత్‌కుమార్, అధ్యాపకులు గాజుల వెంకటేశం, విప్రకాష్, బండి మల్లేశం, టి.సంతోష్‌కుమార్, చంద్రకాంత్, గీత తదితరులు పాల్గొన్నారు.

దివ్యబాల విద్యాలయంలో..

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజిపురం గ్రామంలో గల దివ్యబాల విద్యాలయంలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు కాటరాజు, పాఠశాల కరస్పాండెంట్ కాట చిన్నప్ప , ప్రిన్సిపల్ జి.హరికృష్ణ, ఉపాధ్యాయులు ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, కుమార్, శౌరీలు, సుందరి, రమాదేవి, సంధ్యరాణి, అనిత పాల్గొన్నారు.

అరవిందో జూనియర్ కళాశాలలో..

చౌటుప్పల్ : పట్టణంలోని అరవిందో జూనియర్ కళాశాలలో శుక్రవారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యాజమాన్యం బత్తుల శంకర్, వి.రాజశేఖర్, విష్ణుకుమార్, శ్రీనివాస్, మల్లేష్, లింగస్వామి, అధ్యాపకులు అంజయ్య, రాములు, శ్రీనప్ప, లింగయ్య, చంద్రశేఖర్, మహేష్, నాగలక్ష్మి, ప్రియాంక, మాదురి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు బహూకరణ

భువనగిరిటౌన్ : పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రానికి 10, తాతనగర్‌లో గల కేంద్రానికి 20కుర్చీలను శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో బహూకరించారు. కార్యక్రమంలో క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షుడు పడమటి జగన్మోహన్‌రెడ్డి, చిన్న లక్ష్మణ్, వేమూరి అశోక్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు నవత, బాలమణి, అరుణ తదితరులు ఉన్నారు.

బాలికల ఉన్నత పాఠశాల తనిఖీ



రామన్నపేట : పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న డీఈఓ నారాయణరెడ్డి

సాక్షి ఎఫెక్ట్..

రామన్నపేట : రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం సాక్షిలో బడి ఇలా...చదివేది ఎలా? అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓతో ఫోన్‌లో మాట్లాడి పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలని కోరారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద డైనింగ్‌హాల్, ప్రహరీ, మంచినీటి ట్యాంకు, మైనర్ మరమ్మతులు, ఎలక్ట్రిషన్ పనులకు రూ. 27లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రహమత్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



భువనగిరిరూరల్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



తుర్కపల్లి : రాంపూర్‌తండా మోడల్ స్కూల్‌లో..

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం మండ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా ఉడుత నిహారిక, జిల్లా విద్యా శాఖ అధికారిగా అబ్దుల్ అజీమ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోరి లింగయ్య, ఉపాధ్యాయులు సైదారావు, సైదులు, సోని, శోభ, స్వప్న పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించి అలరించారు. ప్రిన్సిపల్‌గా కె అనుశ్రీ, ఎంఈఓ గా కే సాయి ప్రసన్న, డీఈఓగా రత్న, ఎంపీడీఓగా జశ్వంత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మధు ప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రమీల

భూదాన్‌పోచంపల్లి : మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని సార్ప్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో సార్ప్ సంస్థ ఆధ్వర్యంలో గృహహింస, చట్టాలపై ప్రభుత్వ అధికారులు, మహిళలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను తగ్గించడానికి ప్రతిఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు.లింగవివక్షతను రూపుమాపి అందరూ సమానమనే భావనను పెంపొందించాలని అన్నారు. బాలకార్మికులు, లింగనిష్పత్తి, బాల్య వివాహాలు, చైల్డ్ ట్రాఫికింగ్ జరిగితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో గృహహింస కేసులకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 181కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ ,ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి, డీసీపీఓ సైదులు, సఖీ అడ్మినిస్ట్రేటర్ లావణ్య , ఎంపీఓ మాజీద్, జంగమ్మ, సరిత, స్వరూప, రాకేశ్, బి.స్వామి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

మోత్కూరు : క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్ అన్నారు. మాతృదేవోభవ - పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిరుమర్తి యాదయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కురుమేటి సాయికుమార్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు దొండ నాగరాజు, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కోక భిక్షం, ప్రధానోపాధ్యాయుడు అగ్గిరాములు, ఉపాధ్యాయులు లింగమల్లు, ఉప్పలయ్య, గ్రామ పెద్దలు కురుమేటి నరేందర్, కురుమేటి సైదులు, గోవర్ధన్, రాజేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.

చిన్నమేడారంను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేలు



చిన్నమేడారంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

రాజాపేట : మండలంలోని చిన్నమేడారం సమ్మక్క- సారలమ్మలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క- సారలమ్మల గద్దెలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, అనూరాధ, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకట్‌రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, గాల్‌రెడ్డి, నాయకులు తిరుమలేష్, గుంటి కృష్ణ, మోత్కుపల్లి ప్రవీణ్, సంతోష్ గౌడ్, కటుకం స్వామి, జశ్వంత్, నర్సింహులు, వీరేషం, స్రవంతి, మాజీ సర్పంచ్‌లు గుంటి మధుసూదన్‌రెడ్డి, గంధమల్ల నర్సింహులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, సీపీఎం నాయకులు కూడా..

బీజేపీ, సీపీఐ తదితర పార్టీల నాయకులు చిన్నమేడారంలో పూజలు చేశారు. ఈ పూజల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు, సీపీఐ జిల్లా నాయకుడు గొల్లూరి రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, పోచయ్య పాల్గొన్నారు.

దేవాలయ కమిటీ ఎన్నిక



భిక్షపతిని సన్మానిస్తున్న తడక వెంకటేశం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుడికాల భిక్షపతి, ధర్మకర్తలుగా పొట్టబత్తిని ధనుంజయ్య, అమరేందర్, భోగ శ్రీరాములు, తంతరపల్లి యాదగరి, చెడుదూప జానకి రాములు, పొట్టబతిని గిరి, మల్లేశ్, తిరుమల్, జెల్ల దుర్గయ్య, కృష్ణ, భోగ అయ్యప్ప, మూశం నవీన్, భావనారుషి, సిద్దుల రామకృష్ణ, తంతరపల్లి పాండు, ఇబ్రహీంపట్నం శేఖర్, నర్సయ్య, యంబ లక్ష్మి, చిక్క రూప, నల్ల నర్సమ్మ, కుసుమ సాయి, కుడికాల మల్లేశ్, శివచారి, గోలి నందు, లంగారు సాయి, వంగూరి శ్రీను, తిరుమలేశ్, బాలయ్య, మహేశ్, ఇస్తారి, నీలం నవీన్ ఎన్నికయ్యారు. అనంతరం బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో నాయకులు భారత లవకుమార్, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, పాండు, శ్రీని వాస్, యాదగిరి, యతీనందం, వినోద్, వెంకటేశం పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకనకదుర్గ ఆలయ ఉత్సవాలు



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళలు పెద్దఎత్తున్న అమ్మవారికి బోనాలు సమర్పించారు. సాయంత్రం బండ్లు, వాహనాలు ప్రదర్శనగా దేవాలయం చుట్టూ తిరిగాయి. శ్రీపుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మదనభినోద్దండ విద్యా శంకర భారతీ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్‌రెడ్డి-సునందిని దంపతులు, ఎంపీటీసీ యాస కవిత, మాజీ ఎంపీపీ పి.హేమలత, మాజీ జెడ్పీటీసీ పి.పూర్ణచందర్‌రాజు, మాజీ సర్పంచ్‌లు జెన్నాయికోడె నగేష్, బీసు చందర్‌గౌడ్, యాస లక్ష్మారెడ్డి, గ్రామపెద్దలు యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథగౌడ్, పోతగాని మల్లేశంగౌడ్, అరుణ, బీసు ధనలక్ష్మి, కాశీనాథ్, మల్లేశం, అయిలయ్య, జహంగీర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్యనందితకు నివాళి



భువనగిరి : లాస్య నందిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కొల్పుల అమరేందర్, కౌన్సిలర్స్ గోమారి సుధాకర్‌రెడ్డి, నాయకులు అబ్బగాని వెంకట్‌గౌడ్, నక్కల చిరంజీవి, రాచమల్ల రమేష్, తాడెం రాజశేఖర్ పాల్గొన్నారు.

లాస్య నందిత మృతి బాధాకరం

యాదగిరిగుట్ట : సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లాస్య నందిత ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

టీ షర్టుల అందజేత

బీబీనగర్: మండల కేంద్రంలోని కబడ్డీ క్రీడాకారులకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్, నాయకులు దస్తగిరి, రవికుమార్, నరేందర్, ప్రవీణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై భయం వీడాలి

ఆత్మకూరు(ఎం): విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని కూరెల్ల, పల్లెర్లలో ఎస్‌ఎఫ్‌ఐ, రాఘవాభారతి గ్రంథాలయం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు దోహదం చేస్తాయన్నారు. టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవాభారతి గ్రంథాలయ అధ్యక్షుడు వంగాల రమేష్, నాయకులు ఈర్ల రాహుల్, కాటం నరేష్, వంగాల శ్రవణ్, కొంపెల్లి వెంకటేష్, మమ్మద్ నయిమ్, సిద్దిక్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య దర్శనం మోక్షదాయకం



అయోధ్యకు వెళ్లి వచ్చిన వారిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : అయోధ్య దర్శనం మోక్షదాయకమని టెలికాం అడ్వయిజరీ బోర్డు మెంబర్ రమనగోని శంకర్ అన్నారు. మండలంలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన పలువురు శ్రీరామ భక్తులు ఇటీవల అయోధ్యను సందర్శించి తిరిగి స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా శుక్రవారం వారిని బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఊదరి రంగయ్య, సప్పిడి లింగారెడ్డి, ఇటికాల దామోధర్ రెడ్డి, పర్నె శేఖర్‌రెడ్డి, బాతరాజు గణేష్, శంకరయ్య, ఎర్రగోని శ్రీనివాస్, పెద్దగోని జంగయ్య, పిల్ల శ్రీనాథ్, భాస్కర్, ఏ.రమేష్, లింగస్వామి, ఆర్.రమేష్, లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

భువనగిరిటౌన్ : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు ఎండీ బాబా అన్నారు. శుక్రవారం మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు కష్టపడి చదవాలన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్.హమీద్ పాశ, వార్డెన్ ఎండీ.శానుర్, ఉపాధ్యాయులు రమేష్, నవీన్, భిక్షపతి, మురళీమోహన్, తులసి ప్రసాద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఆత్మకూరు(ఎం) : మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం వచ్చిన దరఖాస్తు లను శుక్రవారం తహసీల్దార్ రవికుమార్ పరిశీలించారు. 1562మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోగా 125దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ సఫీయొద్దీన్, ఆర్ఐ వై.మల్లిఖార్జున్‌రావు పొందు ఉన్నారు.

బీమా చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన పొనగాని రవీందర్‌గౌడ్ ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. దీంతో టాడి కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.25వేల బీమా చెక్కును వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ జిల్లా అధికారి పి.యాదయ్య మృతుడి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని రాములు, గడ్డం దశరథగౌడ్, పరకాల నర్సయ్య ఉన్నారు.

వలిగొండ : మండలంలోని మొగిలిపాకకు చెందిన షేక్ నానాబి బేగం,లోతుకుంటకు చెందిన పాక నర్సింహ ఇటీవల మృతి చెందారు. వారికి బీఆర్‌ఎస్ పార్టీ నుంచి మంజూరై బీమా చెక్కులను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డేగల పాండరి, వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, అరూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ జడిగె భిక్షపతి, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, మమత నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్, రత్నయ్య,కిరణ్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.